

# (అ)భయం

## కొమ్మిశెట్టి మోహన్

**నాలో విసుగు పెరిగిపోతోంది.**

**దాదాపు గంటనుంచీ ఆటోకోసం ఎదురుచూస్తున్నాము. కానీ మచ్చుకు ఒక ఆటో కూడ కనిపించలేదు. హైదరాబాదు మహానగరమాయె. అందులోను మేము నిలుచున్నది ఒక ప్రధానమైన రోడ్డు.**

**ఆటోలే కాదు, సిటీబస్సులు, కార్లు, సైకిళ్ళు, రకరకాల వాహనాలు ఒకదానితో ఒకటి పోటీపడుతున్నట్లు పరుగెడుతూ వుంటాయి. ఈరోజు కూడ యథాప్రకారం అన్ని రకాల వాహనాలు తిరుగుతున్నాయి. కానీ ఆటోలకేమైంది?**

నా పక్కనే నాతోపాటు నాలుగు సూటుకేసులు, ముగ్గురు పిల్లలు, శాంతీ. నాలాగే శాంతీ, పిల్లల్లోనూ అసహనం పెరిగిపోతోంది. ఇంకా ఎంతసేపు ఇలా నిలబడాలని పిల్లలు మారాం చేయసాగారు. "ఇదేమి టండీ! చిత్రంగా వుంది. గంట కావస్తున్నా ఒక్క ఆటో కూడ రావటం లేదు. కొంపదీసి ఏదైనా స్ట్రైకుగానీ, బంద్ గానీ లేదు కదా?" శాంతి అంది.

"చూడు శాంతీ! నీకన్నీ అనుమానాలే. ఇలా బారులు తీరి ఇన్ని రకాల వాహనాలు తిరుగుతున్నాయి. ఇంత జనప్రవాహం ముందుకు సాగుతోంది. అలాంటప్పుడు 'బంద్‌గానీ లేదు కదా!' అంటున్నావ్. ఆ మాత్రం ఆలోచించలేవూ?" నేనూ అసహనంగానే అన్నాను.

"పోనీ బంద్ కాకపోయినా, ఆటోవాళ్ళు మాత్రమే ఎందుకు స్ట్రైక్ చేసి వుండకూడదు?" అంది శాంతి.

నిజమే, శాంతి వాదనలో పస లేకపోలేదు. ఈ ప్రజాస్వామ్యంలో ఎవరు, ఎప్పుడు, ఎందుకు, ఎలా, నిరసన వ్యక్తం చేస్తారో చెప్ప లేము. ఇంతసేపు ఆదుర్దా పడటం తప్ప నేను ఆ దిశగా ఆలోచించ లేదు. శాంతిని కళ్ళతోనే అభినందించాను.

విషయం ఆరా తీద్దామని వెళుతున్న ఒక పెద్దమనిషిని ఆపి, "చూడండి, ఒక్క ఆటో కూడ కనిపించడం లేదు. బంద్‌గానీ, స్ట్రైక్ గానీ లేదు కదా?" అడిగాను.

ఆ పెద్దమనిషి నన్నొకసారి ఎగాదిగా చూసి, "సారీ, నాకు తెలీదండీ!" మరో ప్రశ్నకు అవకాశం ఇవ్వకుండా చకచకా ముందుకు సాగిపోయాడు. మరోవ్యక్తి అటుగా వచ్చాడు.

"హలో సార్! ఒక్క ఆటో కూడ తిరగడం లేదు. కారణం మీకేమైనా తెలుసా?" అడిగాను.



"అవునండి, నిన్నరాత్రి పదిగంటల నుంచి ఆటో యూనియన్‌వాళ్ళు నిరవధికంగా స్ట్రైక్ చేస్తామని ప్రకటించారు. ఆటో చార్జీలు పెంచాలనీ, ఆటో డ్రైవర్ల పట్ల పోలీసుల వేధింపులు ఆపాలనీ, వారి ప్రధాన డిమాండ్లు. అంతవరకు ఆటోలు నడపరట. మీరు సిటీబస్సులో వెళ్ళడం మంచిది". ఆ వ్యక్తి సవివరంగా చెప్పి, ఒక ఉచిత సలహా కూడ పారేసి వెళ్ళాడు.

నెత్తిమీద పిడుగు పడినట్లైంది. నాలో చికాకుతో పాటు టెన్షన్ కూడ పెరిగింది. సమయం పదిగంటలు కావస్తోంది. కాచీగూడ స్టేషన్‌కు వెళ్ళాలి. ట్రెయిన్ మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరుతుంది. ట్రాఫిక్‌జామ్ లేకుంటే అర్ధగంటలో చేరుకోవచ్చు. ఒక గంట ముందుగా వుండడం ఎందుకైనా మంచిది. కానీ ఇంతవరకు ఆటోనే దొరకలేదు. ఇంత లగేజీతో, భార్యాపిల్లలతో సిటీ బస్సులో వెళ్ళడం అసాధ్యం. ఫుట్‌బోర్డు మీద కాలుమోపడానికి కూడ వీలు లేనంత రద్దీగా వెళుతున్న సిటీబస్సుల్నీ, సర్కస్ ఫీట్లతో, రకరకాల విన్యాసాలతో, బస్సుకు వ్రేలాడుతున్న ప్యాసింజర్లనీ, చూస్తేనే గుండె దడ పుడుతుంది.

ఏం చేయాలో తోచక నేను అటు, ఇటు దిక్కులు చూడసాగాను. ఇంతలో "ఏమండీ, ఆటో!" శాంతి ఒక్కసారిగా కేకేసింది. నేను ఉలిక్కిపడ్డాను. అవును, నిజంగానే ఆటోనే! ఎడారిలో ఒయాసిస్సులా సాక్షాత్కరిస్తోంది. చిరకాలంగా తపస్సు చేస్తోన్న భక్తున్ని కరుణించి సాక్షాత్కరిస్తున్న భగవంతునిలా అల్లంతదూరంలో ఆటోడ్రైవర్. నేను చేయి ఊపుతూ, "ఆటో... ఆటో..." కేకేశాను. ఆటో మమ్మల్ని దాటుకుని శరవేగంతో వెళ్ళిపోయినట్లే పోయి, పది అడుగులదూరంలో ఆగింది. నేను పరుగెత్తి సమీపించాను.

"కాచిగూడ స్టేషన్‌కు వెళ్ళాలి" అన్నాను. ఆటోడ్రైవర్ నాకేసి ఎగాదిగా చూశాడు. నలభైఐదు, యాభై ఏండ్లుంటాయి అతనికి. ఎత్తుగా, బలంగా, నల్లగా వున్నాడు. ముఖంలో మొరటుతనం, కరకుతనం.

**కథ**

"సాబ్, నిన్నరాత్రి నుంచి ఆటోలు బంద్. మీకు తెల్వదా? నేను మిమ్మల్ని ఎక్కించుకుని వెళ్ళినా, యూనియన్‌వాళ్ళు వూరుకోరు. మధ్యలో ఎక్కడైనా గొడవకావచ్చు" ఆటోవాలా కొంచెం సేపు ఆలోచించి మళ్ళీ అన్నాడు.

"సాబ్! పాపం ఫ్యామిలీతో వున్నారు. అందుకని నేనేమో ఎక్కించుకుంటాను. మెయిన్‌రోడ్డులో అసలు వెళ్ళలేం. సందులు, గొందుల్లో పోవాలి. రిస్కు వుంది. ఏక్‌సౌ, బీస్ రూపయా దేనా సాబ్!"

మామూలుగా మీటరు వేసినా, ఇరవై రూపాయలకంటె ఎక్కువ కాదు. అయినా ప్రస్తుతం మరోమార్గం కనిపించడంలేదు. "సరే భాయ్!' ఇబ్బంది అర్థమయింది. అయినా మరీ ఎక్కువ అడిగావు. నూరు రూపాయలిస్తాను. మాకు థోడా హెల్ప్ కరో భాయ్!" అన్నాను బ్రతిమాలుతున్నట్లు. ఆటోవాలా ఏమనుకున్నాడో! "సరే సాబ్!

**"సాబ్! లాభం లేదు అక్కడ ఎదురుగా పాన్‌షాప్ వద్ద గుంపు మా వాళ్ళే. చేతుల్లో సైకిల్‌చైన్లు, హాకీస్టిక్కులు వున్నాయి చూశారా... అంతా అల్లా దయ! నేనేమి మాట్లాడినా వాళ్ళు వినరు. మీరూ, అమ్మగారూ, వాళ్ళని ఏదోవిధంగా బ్రతిమాలండి. గుండెజబ్బు మనిషిననో, ఆమె కూడ జబ్బు మనిషనీ, చిన్నపిల్లలున్నారు. లగేజీ చాలవుందనీ, ఎలాగో కనికరించి వదిలెయ్యమనీ చెప్పండి. తర్వాత మీ అదృష్టం"**

కూచోండ్రి. అయితే దార్లో ఎవరైనా పరేషాన్ చేసి నిలిపేస్తే నేనేమీ చెయ్యలేను. ముందే చెబుతున్నాను". ఎలాగైతే అలాగవుతుందని ఎక్కి కూచున్నాము.

ఆటో మెయిన్‌రోడ్డును తప్పించి ఇరుకైన సందులు, గొందుల గుండా ముందుకు పోతోంది. అయినా మాలో ఆందోళన, ఆరాటం, భయం, మధ్యలో ఏమౌతుందో! సురక్షితంగా చేరుకుంటామా? శాంతీ, నేనూ, మౌనంగా ఒకరినొకరు చూసుకోసాగాము. పిల్లలు ఇదేమీ బోధ పడనట్లు మా ఇద్దరి ముఖాలకేసి చూడసాగారు. నేను అద్దంలోంచి డ్రైవర్‌ని గమనించసాగాను. ముందే గంభీరమైన ముఖం. మరింత గంభీరంగా కనిపించింది. ఆ ముఖంలో ఏదో పట్టుదల, తెగింపు...

ఇంతలో సడన్ బ్రేకుతో ఆటో ఆగింది. నా ఆలోచనలు ఠక్కున ఆగి పోయాయి. గుండె వేగంగా కొట్టుకోసాగింది. ఆటో ఎందుకాపాడు?

"సాబ్! అదో, ఎదురుగా చాయ్ కా దూకాన్ దగ్గర చూడుండ్రి. మా దొంగ నాయాళ్ళు పొంచుకుని వున్నారు. మనం కొంచెం ముందుకు పోతే ఆ పాగల్ నాయాళ్ళు నన్ను బతకనియ్యరు. ఆటో కూడ తుక్కు తుక్కు చేస్తారు" అంటూ మెరుపువేగంతో ఆటోని మరో చిన్నగల్లీలోకి తిప్పాడు. ఆటో మరో ఇరుకైన గల్లీగుండా వెళ్ళి ఒకచోట ఆగింది. అది చిన్నపిల్లల కాన్వెంట్ స్కూల్‌లా వుంది. చాల ఇరుకైన గల్లీ. చుట్టూ పరిసరాలు కూడ ఛండాలంగా వున్నాయి. అయినా అక్కడ స్కూల్ నడుస్తోంది. గ్రుడ్డిలో మెల్లలా స్కూల్ చుట్టూ చిన్న కాంపౌండ్ వుంది.

డ్రైవర్ ఆటో దిగాడు. మళ్ళీ ఏం ఉపద్రవం ముంచుకొచ్చింది? డ్రైవర్ ఆటో ఎందుకు దిగాడు? నేను ఆలోచనల్లోంచి తేరుకోకముందే అతనన్నాడు.

"సాబ్! ఈ ఏరియాలో ఖత్‌రా హై. ఇక్కడికి సామాన్యంగా ఎవరూ రారు. మనం కొంచెంసేపు ఆగితే ఇప్పుడు వచ్చిన గల్లీలో పొంచివున్న వాళ్ళు పోవచ్చు. ఇక్కడ కొంచెంసేపు ఆగుదాం".

ఇక చేయగలిగిందేమీ లేదు. రోట్లో తలదూర్చాము. రోకటిపోట్లకు భయపడితే ఎలా? అంతా వాడిలీల! కాదు, అంతా ఆటోవాలా దయ! నీటముంచినా, పాలముంచినా, అతనిదే భారం. నేను మౌనంగా వున్నాను.

"సాబ్! మీరేమీ పరేషాన్ కావద్దు. కొంచెం ఓపిక పట్టండి. నేను ఇక్కడ వుంటే బాగుండదు. అలా దూరంగా పోయి కూచుంటాను". జేబులోంచి బీడీ తీసి ముట్టించి, ఎదురుగా కనిపించేంత దూరంలో మురికి కాల్వపైన వున్న చిన్న అరుగుమీద కూచున్నాడు, ఆటోవాలా.

కాలం చాల బరువుగా సాగుతోంది. ఒకటి... రెండు... అయిదు... నిమిషాలు గడిచాయి. ఆటోడ్రైవర్ నిర్వికారంగా అక్కడ కూచుని బీడీమీద బీడీ కాలుస్తున్నాడు. తుఫాను తాకిడికి కకావికలమై, వేట గాడు సంధించిన బాణాలకు జడిసి, తమ గూళ్ళలో ఒదిగికూచున్న పక్షుల్లా, మేము ఆటోలో బిత్తర చూపులు చూస్తూ ఒదిగికూచు న్నాము. దారిన వెళ్ళేవారు మమ్మల్ని చిత్రంగా చూస్తూ వెళుతున్నారు.

అలా పది నిమిషాలు, పది యుగాలుగా గడిచాయి. డ్రైవర్ లేచి వచ్చాడు. మా ప్రాణాలు లేచి వచ్చాయి. అతను ఆటో స్టార్టు చేస్తూ అన్నాడు.

"సాబ్! మనం మళ్ళీ ఇప్పుడు తిరిగొచ్చిన గల్లీ గుండా వెళితే, మా వాళ్ళు అక్కడే వుండచ్చు. ఇంకో గల్లీగుండా పోదాం".

నేను సరేనన్నట్లు మౌనంగా గంగిరెద్దులా తలాడించాను. ఎత్తు పల్లాలు, గుంతలు, అధిగమిస్తూ ఆటో కొంత దూరం ముందుకు సాగింది. ఇంతలో మళ్ళీ ఠక్కున బ్రేకు వేశాడు డ్రైవర్. "సాబ్! లాభం లేదు అక్కడ ఎదురుగా పాన్‌షాప్ వద్ద గుంపు మా వాళ్ళే. చేతుల్లో సైకిల్‌చైన్లు, హాకీస్టిక్కులు వున్నాయి చూశారా... అంతా అల్లా దయ! నేనేమి మాట్లాడినా వాళ్ళు వినరు. మీరూ, అమ్మగారూ, వాళ్ళని ఏదోవిధంగా బ్రతిమాలండి. గుండెజబ్బు మనిషిననో, ఆమె కూడ జబ్బు మనిషనీ, చిన్నపిల్లలున్నారు. లగేజీ చాలవుందనీ, ఎలాగో కనికరించి వదిలెయ్యమనీ చెప్పండి. తర్వాత మీ అదృష్టం" డ్రైవర్ ఆటోలోంచి దిగి చేతులెత్తేశాడు.

ఇంతలో ఆటో యూనియన్‌వాళ్ళు కేకలేస్తూ పరుగెత్తుకొచ్చారు. "మార్‌రే, బద్మాష్‌కు... సాలేకు ఛోడో మత్... ఎయ్‌రా నా కొడు కుని...మనమంతా ఆటోలు ఆపి బంద్ చేస్తే, ఈ బద్మాష్ నా కొడుకు ఒక్కడే తెలివైనోడన్నట్లు బాడుగ తోల్తాడు" డ్రైవర్ని చుట్టుముట్టి చొక్కా పట్టుకుని లాగారు, "లాత్‌మారో సాలేకు, షరమ్‌నై క్యారే కుత్తే"... నోటికొచ్చినట్లు తిడుతూ, అతన్ని ఈడుస్తూ, తోస్తూ వున్నారు. మరి కొందరు మావైపు వచ్చారు. మాకు ముచ్చెమటలు పోశాయి. భయం తో కెవ్వున కేకేసి పిల్లలు వాళ్ళ అమ్మను చుట్టుకున్నారు.

"ఏం సార్! చదువుకున్నవారు మీరూ ఇలాచేస్తే ఎలా చెప్పండి. మేం పెళ్ళాం, పిల్లల్ని పస్తులు పెట్టి బంద్ చేస్తే, ఈ బద్మాష్‌గాడు దర్జాగా బాడుగ తోల్తే మీరైనా ఆలోచన చెయ్యాల కదా! మధ్యలో



మేము అప్పటికే మానసికంగా, శారీరకంగా బాగా అలసిపోయి వున్నాము. బండితో పాటు పరుగెత్తలేకపోతున్నాము. మాయాబజారు లాంటి ఈ మహానగరంలో ఈ ముసలాడు బండి ఏ సందులోనో, గొందులోనో లాక్కుపోతే, మేము దారితప్పితే!అమ్మో, పిల్లలు, లగేజీ! గుండె గుభేలుమంది. ఎక్కడలేని ఓపిక తెచ్చుకుని పరుగులాంటి నడక ప్రారంభించాము.

రిస్కు వుంటుందని తెలీదా? మేమంతా గాజులు వేసుకుని వుంటాం అనుకున్నారా? దిగండి, లగేజి దించేయండి..." వారు ఇంకా ఏదో మాట్లాడుతున్నారు.


మాకు ఆ మాటలేవీ వినిపించడం లేదు. నాకు వళ్ళంతా చెమటలు పట్టాయి. నిస్సత్తువ వ్యాపించింది. నోటమాట రావటంలేదు. ఎలాగో ధైర్యం కూడగట్టుకుని దీనంగా అన్నాను.

"మాదే పొరబాటు. పాపం, డ్రైవర్‌ది తప్పులేదు. అతను ససేమిరా, రానన్నాడు. మేమే బ్రతిమిలాడి ఒప్పించాము. చాల అర్జంటుగా వూరెళ్లాలి. చిన్నపిల్లలు, లగేజి కూడ చాల వుంది. మమ్మల్ని వెళ్ళనివ్వండి".

"సారీ,సార్! మేం ఏమీ చేయలేం. మర్యాదగా వుండదు. దిగండి" అంటూ మమ్మల్ని దింపి, లగేజి క్రింద పెట్టేశారు. డ్రైవర్ తన చేయి దాటిపోయిందన్నట్లు, బితుకు బితుకుగా, ఒక వారగా నిలబడ్డాడు. కుక్కిన పేనులా వుందతని పరిస్థితి.

నాలో టెన్షన్, కోపం, ఉద్వేగం, ఆక్రోశం, ఆవేశం, ఆదుర్దా... నా చేతకానితనానికి నాపై నాకే జాలి, కసి. చుట్టూ జనం పోగయ్యారు. ఎవరికీ నోరు తెరిచి మాట్లాడే ధైర్యం లేదు. దారిన పోయే సమస్యల్ని, అనవసరంగా ఎవరు నెత్తికెత్తుకుంటారు? పట్టపగలు, నడిరోడ్డు మీద మానభంగాలు, దోపిడీలు, హత్యలూ, జరుగుతున్నా జనం, మౌనంగా చూస్తుంటారు. అంత శాంతమూర్తులు మన జనం. అలాంటి వారికి ఇలాంటి సన్నివేశం ఏపాటిది? ఎవరిలోనూ, చలనంలేదు. ఎవరికీ చీమకుట్టినట్లైనా లేదు. కొద్దిసేపు నిలబడి ఎవరిదారిన వారు వెళుతున్నారు. ఇంకా ఉత్సుకత మిగిలివున్నవారు తర్వాత సీన్ ఎలా వుంటుందోనని ఎదురు చూస్తూ నిలబడ్డారు. అందరిమధ్య నేనొక ముద్దాయిలా తలవంచుకుని నిలబడ్డాను. నాకు సిగ్గుగా, తల తీసేసినట్లనిపించింది.

ఇంతలో అటుప్రక్కగా బండిలాంటిది తోసుకుంటూ ఒక ముసలాయన వెళుతున్నాడు. ఆందోళనకారుల్లోనే కొందరు అతన్ని కేకేసి పిలిచారు. "ఏ బుడ్డా! గిట్లరా! సార్ వాళ్ళని కాచీగూడ స్టేషన్‌కి తీస్కుపో. ఆ లగేజీ గాడీలో వేస్కో" వారు ముసలాయన్ని పురమాయించారు. వీరిలో కూడ ఉపకారగుణం,మంచితనం వుందన్నమాట. నాకు ఆశ్చర్యమేసింది.




"బండి తోసుకుంటూ ఈ ముసలాయెన మనల్ని స్టేషన్‌కు ఎప్పటికి తీసుకువెళతాడండి. మనమంటే నడవగలం. పిల్లల సంగతేమిటి? అప్పుడే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. ఎండ తీవ్రత పెరిగింది. పిల్లల్ని బండిలో కూచోబెట్టి మనం వెనకాలే నడుద్దాం" శాంతి అంది. ప్రస్తుతానికి మనం చేయగలిగిందేమీ లేదు. నీళ్ళలో మునిగిపోయేవాడికి గడ్డిపోచైనా ఆధారమే మరి!" నేనన్నాను.

ముసలాయెన రొప్పుతూ, ఆయాసపడుతూ, మెల్లగా బండి లాక్కెళుతున్నాడు. నేను ఆటోడ్రైవర్ని పిలిచి ఒప్పందం ప్రకారం డబ్బు ఇచ్చేశాను. అతను, "మాఫ్ కరో సాబ్, నాకు చాల బాధగా వుంది" అన్నాడు. నేను మరేమీ మాట్లాడకుండా అతని భుజం తట్టి బండి వెనుక బయలుదేరాను.

"నేరుగా పోతే ఇక్కడికి సుమారు ఐదు కిలోమీటర్లు వుంటుంది స్టేషన్. అలా కాకుండా గల్లీలోంచి పోతే, ఒకటి, ఒకటిన్నర కిలోమీటర్ దూరం తగ్గుతుంది. గట్లా పో"... బండి ముసలాయెనకు గుంపులోంచి ఉచిత సలహాలు ఇస్తున్నారు.

మేము అప్పటికే మానసికంగా, శారీరకంగా బాగా అలసిపోయి వున్నాము. బండితో పాటు పరుగెత్తలేకపోతున్నాము. మాయాబజారు లాంటి ఈ మహానగరంలో ఈ ముసలాడు బండి ఏ సందులోనో, గొందులోనో లాక్కుపోతే, మేము దారితప్పితే!అమ్మో, పిల్లలు, లగేజీ! గుండె గుభేలుమంది. ఎక్కడలేని ఓపిక తెచ్చుకుని పరుగులాంటి నడక ప్రారంభించాము.

పాపం, శాంతిని చూస్తే జాలేసింది. ఎన్నో రోజులుగా పిల్లలతో అలా నాలుగు రోజులు తిరిగి రావాలని శాంతి కోరిక. ఆ కోరిక ఇన్నాళ్ళకి నెరవేరింది. ఒక వారం రోజులు ఆఫీసుకు సెలవు పెట్టి బయలుదేరాము.రెండు రోజులు నాగార్జునసాగర్‌లో గడిపాము. అక్కడి నుంచి హైదరాబాదుకు వచ్చాము. ఇక్కడ మూడు రోజులు ఆనందంగా గడచిపోయాయి.పిల్లలు రామోజీ ఫిలింసిటీ, ఓషన్‌పార్క్, యన్.టి.ఆర్. గార్డన్స్, జూ పార్క్, సాలార్‌జంగ్ మ్యూజియం, చార్‌మినార్, అన్నీ చూస్తూ బాగా ఎంజాయ్ చేశారు. అంతా సవ్యంగానే జరిగింది. తీరా తిరుగు ప్రయాణంలో ఇలా అవస్థలు పడాల్సి వచ్చింది. ఇన్ని రోజుల ఆనందం, ఉత్సాహం, అంతా చల్లబడిపోయింది. విపరీతమైన భయాందోళనలకు గురికావలసి వచ్చింది... ఇలా సాగుతున్నాయి నా ఆలోచనలు. బహుశ శాంతి కూడ ఇలాగే ఆలోచిస్తోంది కాబోలు. అలా ఎంతదూరం నడిచామో తెలీదు.

ఇంతలో ఎక్కడనుంచి వూడిపడ్డాడో మా ఆటోవాలా! "సాబ్, త్వరగా ఎక్కండ్రి. ఇక్కడికి రైల్వేస్టేషన్ రెండు కిలోమీటర్లు వుంటుంది. ఐదు నిమిషాల్లో తీసుకుపోతా", మళ్ళీ ముసలాయెన్ని పురమాయించాడు, "ఏయ్, బుడ్డా! బండి ఆపి త్వరగా లగేజి ఆటోలో పెట్టు".

శాంతీ, నేనూ, సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాము. పద్మవ్యూహం ఛేదించుకుని విజయగర్వంతో బయటపడ్డ అభిమన్యునిలా అనిపించాడు డ్రైవర్. ఇది కలా? నిజమా?

మా ఆలోచనల్ని పసిగట్టిన ఆటోవాలా, "సాబ్, తొందరగా ఎక్కండ్రి. ఆలోచనకి టైంలేదు", తొందరపెట్టాడు. ముసలాయెనకు ముప్పై రూపాయలు ఇచ్చి ఆటోలో కూచున్నాము. ముసలాయెన నమస్కారం పెట్టి బండి తోలుకుని వెళ్ళిపోయాడు. ఆటో వేగం పుంజుకుంది. మళ్ళీ నా ఆలోచనలు కందిరీగ తుట్టలా కదిలాయి. ఈ ఆటోవాలా వాళ్ళని తప్పించుకుని ఎలా వచ్చాడు? తనకి ఇవ్వాల్సిన డబ్బు ఇచ్చేశాము కదా? మళ్ళీ మమ్మల్ని అంత అభిమానంగా వెదుక్కుంటూ రావలసిన పని ఏముంది? ఇందులో ఏమైనా మోసముందా? ఏ మారుమూలకో తీసుకుపోయి, ఆ గ్యాంగ్‌తో కలిసి డబ్బు, దస్కం లాక్కుపోదు కదా! ఏమో, ఈ కాలంలో ఎవ్వరినీ నమ్మడానికి వీలులేదు. అందునా హైదరాబాదులాంటి మహా

నగరాల్లో మాయాజాలం గురించి చెప్పనక్కరలేదు.

** ** **

రెండు రోజుల క్రితం జరిగిన అనుభవం గుర్తొచ్చింది. ఆరోజు సాయంకాలం వరకు జూపార్కులో గడిపి హోటల్ గదికి వచ్చాము. శాంతినీ, పిల్లల్నీ, గదిలో వదిలి నేను మళ్ళీ ఏదో పనిమీద సిటీకి వెళ్ళాను. తిరిగి వచ్చేటప్పుడు సిటీబస్సులో ఇసుకవేస్తే రాలనంత జనం. ఊపిరాడలేదు. రెండుకాళ్ళు కుదురుగా మోపడానికి కూడ చోటు లేదు. నేను ప్యాంటు జేబులో పర్సు తడిమిచూసుకున్నాను. ఫరవాలేదు. భద్రంగానే వుంది. ఇలాంటప్పుడే దొంగలు తమ హస్త లాఘవం చూపెడతారు. నా ప్రక్కనే ఒక మధ్య వయస్కుడు చేతిలో బ్యాగుతో బ్యాలెన్స్‌డ్‌గా నిలబడలేకపోతున్నాడు. అతను తన బ్యాగు, ప్రక్కనే సీటులో కూచున్న వ్యక్తి ఒళ్ళో పెడుతూ, "ప్లీజ్, ఏమీ అనుకోకండి. కడ్డీ పట్టుకుని నిలబడడానికి బ్యాగుతో ఇబ్బందిగా వుంది", అన్నాడు.

సీట్లో కూచున్న పెద్దమనిషి, "అయామ్ సారీ, మీరలాంటివారని కాదు గానీ, సిటీలో చిత్ర విచిత్రాలెన్నో జరుగుతున్నాయి. మీకు తెలియంది కాదు. ఈ బ్యాగులో ఏ బాంబులో, లేక మరే కత్తులో, తుపాకులో వుంటే నా పని గోవింద! రోజులు బాగా లేవు. ఏమీ అనుకోకండి" అంటూ బ్యాగు తిరిగి ఇచ్చేశాడు. నాకు ఒక ప్రక్క నవ్వు, మరోప్రక్క ఆశ్చర్యం కలిగాయి.

ఇంతలో కండక్టరు ఫలానా స్టేజి వచ్చిందని కేకేశాడు. నేను దిగవలసిన స్టేజీ అదే. నేను ఆదరాబాదరాగా జనాన్ని తోసుకుంటూ ఫుట్‌బోర్డు వరకు వచ్చాను. ఎందుకైనా మంచిదని మళ్ళీ ఒకసారి జేబు తడిమి చూసుకున్నాను. ఒళ్ళు ఝల్లుమంది. జేబులో పర్సు లేదు. "దొంగ, దొంగ ఎవరో నా పర్సు కొట్టేశారు". నేను కేకేశాను. నాది అరణ్యరోదనమే అయింది.

"దిగండిసార్! బస్సు కదులుతుంది. మీరు అమాయకుల్లా వున్నారు. ఇంకా ఎక్కడుంటుంది మీ పర్సు. వాడెప్పుడో పరారయ్యుంటాడు" అంటూ నా వెనుకజనం నన్ను తోసుకుంటూ దిగిపోతున్నారు. నేను కూడ అప్రయత్నంగానే దిగేశాను. ఆ గుంపులో దొంగలెవరని గుర్తుపట్టాలి? ఎవరిని అడగాలి? ఎవరి పరుగులు వారివి. అదృష్టవశాత్తు పర్సులో ఐదారు వందలు మాత్రమే వుంది. మిగిలిన డబ్బు హోటల్ గదిలో వుంచి రావడం మేలైంది.

** ** **

నా ఆలోచనలకు బ్రేకుపడింది. "నాకు మన సొప్పలేదు సాబ్. మిమ్మల్ని, పిల్లల్ని, అంత లగేజీతో అలా మధ్యలో, నడిరోడ్డులో వదిలేయడం నాకు బాధగా అనిపించింది. అందుకనే ఎలాగో సందుల్లో, గొందుల్లో పడి మళ్ళీ మిమ్మల్ని చేరుకున్నాను" డ్రైవర్ ఇంకా ఏదో చెబుతున్నాడు. మాటల్లోనే కాచిగూడ స్టేషన్ చేరుకున్నాం. మనసు తేలిక పడింది.

త్వరత్వరగా దిగి లగేజీ దించుతున్నాం. ఆటో డ్రైవర్‌పట్ల నాకు చెప్పలేనంత ఆదరభావం, కృతజ్ఞతాభావం కలిగాయి. నా కళ్ళు చెమ్మ గిల్లాయి. నేను జేబులోంచి యాభై రూపాయలనోటు తీసి అతనికి ఇవ్వబోయాను. అతను, "వద్దు సాబ్! మీతో ఒప్పందం చేసుకున్న డబ్బు అప్పుడే ఇచ్చారు కదా! అన్యాయంగా తీసుకున్న డబ్బు బరకత్ కాదు సాబ్. అల్లా దయ వుండాలే గానీ, పొట్టకూటికి జరిగిపోతుంది. సలాం సాబ్! సలాం అమ్మగారూ!" అంటూ అతను పిల్లల్ని బుగ్గగిల్లి వెనుదిరిగాడు.

నేను, "భాయ్! నీ పేరేమిటి?" అడిగాను. "రసూల్", అతను బదులిచ్చాడు. "రసూల్ భయ్యా! నువ్వు చేసిన మేలు ఎన్నటికీ మరచిపోము" నేను మనస్ఫూర్తిగా అతనికి నమస్కరించాను. శాంతి కూడ అప్రయత్నంగా అతనికి నమస్కరించింది.




లగేజీ మోసుకురావడానికి మేము పోర్టర్‌తో మాట్లాడుతున్నాము. ఇంతలోనే వెనుక పెద్దగా అరుపులు, కేకలు, వినిపించాయి.

"మార్‌దాలో సాలేకు... బద్మాష్ కుత్తేకు. మన కళ్ళు గప్పి మళ్ళీ ఆటో తోల్తాడు. ఎంత ధైర్యం కొడుక్కి..." నోటికొచ్చినట్లు తిడుతూ ఆటోడ్రైవర్ని చితకబాదుతున్నారు యూనియన్ మనుషులు. నా గుండె బాధతో మూల్గింది. విపరీతంగా గుండె కొట్టుకోసాగింది. నేను వెనుదిరిగి రసూల్‌వైపు పరుగెత్తబోయాను. ఇంతలో స్టేషన్‌లోపల అనౌన్సర్ గొంతు వినిపించింది..."ప్రయాణికులకు విజ్ఞప్తి... రైలు బయలుదేరుటకు సిద్ధముగా వున్నది" శాంతి ఠక్కున నా చేయి పట్టుకుని ఆపింది" రైలు బయలుదేరుతోంది. పదండి. మీరు అక్కడికి వెళ్ళి మాత్రం ఏంచేయగలరు?" అంది.

నిజమే, నేను వెళ్ళి మాత్రం ఏం చేయగలను? శాంతినీ, పిల్లల్నీ, వెంటబెట్టుకుని వడివడిగా ప్లాట్‌ఫాం వైపు నడిచాను. లోపల్నుంచి మళ్ళీ ఒకసారి బయటికి చూశాను. వాళ్ళు ఇంకా రసూల్‌ని కొడుతూనే వున్నారు. నా హృదయం ద్రవించిపోయింది."హే భగవాన్! అతన్ని కాపాడు! ఈ పాపమంతా నాది. రసూల్ భయ్యా! నన్ను క్షమించు" నేను మనసులో అనుకున్నాను. పాపం, రసూల్ కౌరవసైన్యం మధ్య చిక్కుకున్న అభిమన్యుడిలా తల్లడిల్లుతున్నాడు.



రైలుకూత వేసి పరుగు అందుకుంది. నాకు రైలుకూతలో రసూల్ ఆక్రందనే వినబడుతోంది. రైలు వేగంతోపాటు రసూల్ జాలిచూపులు నన్ను వెంటాడుతున్నట్లనిపించింది. నా గుండె వేగంగా కొట్టుకోసాగింది. వళ్ళంతా చెమటలు పట్టాయి. భయంతో కళ్ళు మూసుకున్నాను. శాంతి ఓదార్పుగా నా చేతిని తన చేతిలోకి తీసుకుంది. •


లగేజీ మోసుకురావడానికి మేము పోర్టర్‌తో మాట్లాడుతున్నాము. ఇంతలోనే వెనుక పెద్దగా అరుపులు, కేకలు, వినిపించాయి. "మార్‌దాలో సాలేకు... బద్మాష్ కుత్తేకు. మన కళ్ళు గప్పి మళ్ళీ ఆటో తోల్తాడు. ఎంత ధైర్యం కొడుక్కి..." నోటికొచ్చినట్లు తిడుతూ ఆటోడ్రైవర్ని చితకబాదుతున్నారు యూనియన్ మనుషులు. నా గుండె బాధతో మూల్గింది. విపరీతంగా గుండె కొట్టుకోసాగింది. నేను వెనుదిరిగి రసూల్‌వైపు పరుగెత్తబోయాను.